గ్రీనరీ పనులు షురూ


హెచ్‌సీయూ రోడ్డులో పిచ్చి మొక్కలను తొలగించిన దృశ్యం

గచ్చిబౌలి: హైదరాబాద్‌ సెంట్రల్‌ యూనివర్సిటీ రోడ్డులో అర్బన్‌ బయో డైవర్సిటీ అధికారులు గ్రీనరీ పనులు చేపడుతున్నారు. గచ్చిబౌలి స్టేడియం నుంచి హెచ్‌సీయూ బస్‌ డిపో వరకు రోడ్డుకు ఇరువైపులా శుభ్రం చేస్తున్నారు. రెండున్నర కిలోమీటర్లు పొడవునా మొక్కలు నాటనున్నారు. ఐటీ కారిడార్‌లో ప్రధాన రహదారుల సుందరీకరణలో భాగంగా పనులు చేపట్టారు. బ్యూటిఫికేషన్‌ పనులు పూర్తైతే మరింత అందంగా కనిపించే అవకాశం ఉంది.

ఐఎస్‌బీ అసిస్టెంట్‌ ప్రొఫెసర్‌కు అరుదైన గౌరవం

'బ్రైటెస్ట్‌ మైండ్స్‌ ఆఫ్‌ ఇండియా–2025'లో విజయసుందర్‌కు స్థానం



రాయదుర్గం: ఇండియన్‌ స్కూల్‌ ఆఫ్‌ బిజినెస్‌ (ఐఎస్‌బీ) అసిస్టెంట్‌ ప్రొఫెసర్‌ ఎం విజయసుందర్‌కు అరుదైన గౌరవం లభించింది. 'బిజినెస్‌ మింట్‌' ప్రకటించిన బ్రైటెస్ట్‌ మైండ్స్‌ ఆఫ్‌ ఇండియా–2025' టాప్‌–50లో ఆయనకు స్థానం కల్పించింది. ఐఎస్‌బీలో విజయసుందర్‌ బిజినెస్‌ ప్రాసెస్‌ ఎక్సలెన్స్‌, డిజిటల్‌ ట్రాన్స్‌ఫార్మేషన్‌ ఇన్‌ సర్వీసెస్‌, ప్రాజెక్ట్‌ మేనేజ్‌మెంట్‌, ఆపరేషన్స్‌ మేనేజ్‌మెంట్‌ను బోధిస్తున్నారు. పలువురు ఐఎస్‌బీ ఫ్యాకల్టీ ప్రతినిధులు, ప్రొఫెసర్లు, డీన్‌, అధికారులు విజయసుందర్‌ను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

ఖ్యాతి గడించిన సరోజిని


మాట్లాడుతున్న ఆచార్య నాగరాజు

మాదాపూర్‌: మహిళాభివృద్ధికి, సాధికారతకు ఎనలేని కృషి చేసిన మహిళ సరోజినినాయుడని హైదరాబాద్‌ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆచార్య నాగరాజు తెలిపారు. మాదాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం సరోజినీనాయుడు జయంతి, ఆంగ్లభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరోజిని నాయుడు స్వాతంత్య్ర సమరయోధురాలుగా, కవయిత్రిగా, అఖిలభారత జాతీయ కాంగ్రెస్‌ తొలి మహిళా అధ్యక్షురాలిగా ఖ్యాతి గడించారన్నారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ కన్వీనర్‌ తాడిబోయిన రామస్వామియాదవ్‌, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవలింగం, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో పీఓలు కీలకం

ఎంపీడీఓ యాదగిరి

పటాన్‌చెరు టౌన్‌: ఎన్నికల నిర్వహణలో పీఓలు కీలకమని పటాన్‌చెరు ఎంపీడీఓ యాదగిరి అన్నారు. గురువారం పటాన్‌చెరు డివిజన్‌ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రొసీడింగ్‌ అధికారులకు గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 249 మంది పీఓలు హాజరు కావాల్సి ఉండగా, 215 మంది హాజరవగా వీరికి మాస్టర్‌ ట్రైనర్లు అమరేందర్‌ రెడ్డి, చంద్రారెడ్డి ,అల్లంరెడ్డి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి హరిశంకర్‌ గౌడ్‌, ప్రొసీడింగ్‌ అధికారులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల్లో నాణ్యత తప్పనిసరి


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ తదితరులు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్‌ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్‌ నగర్‌ కాలనీలో సుమారు 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను గురువారం కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ల పనుల్లో నాణ్యత తప్పనిసరి అని అన్నారు. రోడ్డుపై వర్షపు నీరు నిలవకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ శ్రావణి, వర్క్‌ ఇన్‌స్పెక్టర్‌ రవికుమార్‌, జి.రవి పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో... టమాట 15, పచ్చిమిర్చి 45, బెండ 40, కాకర 50, దొండ 40, దోస 40, ఆలు 30, చామ 50, కీర 35, బీర 50, వంకాయ 30, గోకర 50, బీన్స్‌ 50, బీట్‌రూట్‌ 40, క్యాప్సికమ్‌ 50, క్యారెట్‌ 30, చిక్కుడు 40, ఉల్లి 40(కేజీ).

చందానగర్‌ ఎంఎంటీఎస్‌.. సమస్యలెన్నో


రైలుపట్టాలు దాటుతున్న ప్రజలు

రైల్వేస్టేషన్‌లో వసతులు కరువు
- ఎఫ్‌ఓబీ ఉన్నా ఎక్కలేక పట్టాలు దాటుతున్న ప్రయాణికులు, కాలనీలవాసులు
- ప్రమాదాలు జరుగుతున్నాయ్‌.. లిఫ్టులు ఏర్పాటు చేయాలని వినతి


కంకర తేలిన రైల్వేస్టేషన్‌ రోడ్డు

చందానగర్‌: చందానగర్‌ ఎంఎంటీఎస్‌ రైల్వే స్టేషన్‌లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. నగరంలో ఎంఎంటీఎస్‌ సర్వీస్‌లు ప్రారంభం అయినప్పటి నుంచి లింగంపల్లి నుంచి హైదరాబాద్‌, ఫలక్‌నుమా వరకు రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయి. కానీ చందానగర్‌ ఎంఎంటీఎస్‌ రైల్వే స్టేషన్‌లో వాహనాల పార్కింగ్‌ స్థలం, రైల్వే స్టేషన్‌ ఎదురు రోడ్డుపై చెత్త చెదారం వేస్తున్నారు. పార్కింగ్‌ స్థలంలో ప్రైవేట్‌ స్కూల్‌ బస్సులు పార్క్‌ చేస్తుండడంతో స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. స్టేషన్‌ ముందు ఉన్న బస్‌షెల్టర్‌ పూర్తిగా శిథిలావస్థకు చేరింది. స్టేషన్‌లో మంచినీటి కుళాయిలు, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయి. రైల్వే స్టేషన్‌ సమీపంలో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పాపిరెడ్డి కాలనీ, చందానగర్‌ వైపు వెళ్లాలంటే ఫుట్‌ఓవర్‌ బ్రిడ్జి ఉన్నా ఎక్కలేక ప్రజలు పట్టాలు దాటుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. వృద్ధులు, మహిళల కోసం లిఫ్టులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రైల్వే స్టేషన్‌లో లిఫ్టులు ఏర్పాటు చేయాలి



చందానగర్‌ ఎంఎంటీఎస్‌ రైల్వే స్టేషన్‌లో ప్రతి రోజు వేలాదిమంది ప్రయాణికులు రాకపోకలు చేస్తుంటారు. ప్లాట్‌ఫారాలు మారాలంటే వృద్ధులు, మహిళలు, వికలాంగులు ఇబ్బందిపడుతున్నారు. ఫుట్‌ఓవర్‌ బ్రిడ్జికి లిఫ్టులు ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు వినతిపత్రం ఇచ్చాము. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

–సుభాష్‌, చందానగర్‌

అక్రమ పార్కింగ్‌పై చర్యలు తీసుకోవాలి



చందానగర్‌ రైల్వే స్టేషన్‌ పార్కింగ్‌ స్థలంలో కొంతమంది స్కూల్‌ బస్సులు పార్కు చేస్తుండడంతో ప్రయాణికులు తమ వాహనాలు పెట్టడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలి.

–విజయ్‌కుమార్‌, పాపిరెడ్డి కాలనీ

ఇబ్బందులివే

- చందానగర్‌ రైల్వేస్టేషన్‌ ఇరువైపులా ప్లాట్‌ఫారాలకు వెళ్లాలంటే ఫుట్‌ఓవర్‌ బ్రిడ్జి ఉంది. వృద్ధులు, వికలాంగులు ఎక్కలేక ఇబ్బందులు పడుతున్నారు.
- రైల్వే స్టేషన్‌ ముందు రోడ్డు కంకర తేలడంతో ద్విచక్ర వాహనదారులు భయపడుతున్నారు. రోడ్డు పూర్తిగా గుంతలు పడింది
- వాహనాల పార్కింగ్‌ స్థలంలో షెడ్డు లేకపోవడంతో ఎండలోనే వాహనాలు నిలుపుతున్నారు.
- ప్రధాన ద్వారం ముందు ప్రైవేట్‌ వాహనాల పార్కింగ్‌తో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు
- బస్‌ షెల్టర్‌ ముందు దుకాణాల ఏర్పాటుతో సమస్యలు నెలకొన్నాయి
- వాహనాల పార్కింగ్‌ వద్ద పిచ్చిమొక్కలు పెరగడంతో ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారింది.
- రైలుపట్టాల వద్ద బారికేడ్లు లేకపోవడంతో ప్రయాణికులు పట్టాలు దాటుతున్న క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి.
- రైల్వేస్టేషన్‌లో వృద్ధులు, వికలాంగుల కోసం ఫుట్‌ ఓవర్‌ బ్రిడ్జికి లిఫ్టులు ఏర్పాటు చేయాలి.


చందానగర్‌ ఎంఎంటీఎస్‌ రైల్వేస్టేషన్‌ ప్రధాన ద్వారం


రైల్వేస్టేషన్‌ ఎదుట స్కూల్‌ బస్సులు పార్క్‌ చేసిన దృశ్యం

కాగా రైల్వే స్టేషన్‌ వద్ద పార్కింగ్‌ స్థలంలో వాహనాల పార్కింగ్‌ కోసం షెడ్డును నిర్మించాలి. బస్‌ షెల్టర్‌ ముందు చిరువ్యాపారుల దుకాణాలను తొలగించి బస్సులు, ఆటోలు నిలబడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. అలాగే వివిధ కాలనీలవాసులు రైల్వే ట్రాక్‌ దాటకుండా ఫెన్సింగ్‌ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

- 'మనూ'లో పార్ట్‌టైమ్‌ పీహెచ్‌డీలో ప్రవేశాలకు చివరి తేదీ ఫిబ్రవరి 17
- 'మనూ' అడ్మిషన్స్‌ డైరెక్టరేట్‌ డైరెక్టర్‌ ప్రొ. వనజ

రాయదుర్గం: మౌలానా ఆజాద్‌ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో స్పాన్సర్డ్‌/సెల్ఫ్‌ ఫైనాన్సింగ్‌ మోడ్‌లో పార్ట్‌టైమ్‌ పీహెచ్‌డీ కోర్సులలో అడ్మిషన్లు పొందేందుకు ఆన్‌లైన్‌ ద్వారా దరఖాస్తులను కోరుతున్నట్లు 'మనూ' అడ్మిషన్స్‌ డైరెక్టరేట్‌ డైరెక్టర్‌ ప్రొఫెసర్‌ ఎం వనజ గురువారం తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు ఫిబ్రవరి 17 ఆఖరుగా అని పేర్కొన్నారు. యూనివర్సిటీలోని స్కూల్‌ ఆఫ్‌ కామర్స్‌ అండ్‌ బిజినెస్‌ మేనేజ్‌మెంట్‌, స్కూల్‌ ఆఫ్‌ టెక్నాలజీ, స్కూల్‌ ఆఫ్‌ సైన్సెస్‌, స్కూల్‌ ఆఫ్‌ ఎడ్యుకేషన్‌ అండ్‌ ట్రెనింగ్‌, స్కూల్‌ ఆఫ్‌ మాస్‌ కమ్యూనికేషన్‌ అండ్‌ జర్నలిజం, స్కూల్‌ ఆఫ్‌ ఆర్ట్స్‌ అండ్‌ సోషల్‌ సైన్సెస్‌లో అడ్మిషన్లు కల్పిస్తామని వివరించారు. దరఖాస్తు ఫారం, ఇతర వివరాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్‌ నెంబర్‌: 6207728673, సాధారణ వివరాలకు: 9866802414, స్కూల్‌ ఆఫ్‌ టెక్నాలజీ, సైన్సెస్‌, కామర్స్‌, బిజినెస్‌ మేనేజ్‌మెంట్‌: 9177461590, స్కూల్‌ ఆఫ్‌ ఆర్ట్స్‌ అండ్‌ సోషల్‌ సైన్సెస్‌, మాస్‌ కమ్యూనికేషన్‌ అండ్‌ జర్నలిజమ్‌ 8374346948లో సంప్రదించాలని సూచించారు.

విద్యుత్‌ సమస్యలపై..

చందానగర్‌: వేమనకాలనీ సబ్‌స్టేషన్‌ పరిధిలో వివిధ కాలనీలలో విద్యుత్‌ సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులు తెలువచ్చని ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

ఏఈ శ్రీనివాస్‌రెడ్డి :	8985564919
ఫ్యూజ్‌ ఆఫ్‌ కాల్‌ :	8985177810
లైన్‌ ఇన్‌స్పెక్టర్‌ మోహన్‌రావు :	9948123155
లైన్‌ ఇన్‌స్పెక్టర్‌ జీవన్‌ :	9393877007
ఏఎల్‌ఎం వెంకటేష్‌ (దీప్తిశ్రీనగర్‌ ఏరియా) :	9989185419
ఏఎల్‌ఎం రమేష్‌ (పీజేఆర్‌ ఏరియా) :	9700905903
ఆర్టిజన్‌ రమేష్‌ (సురక్ష) :	9177772323
ఆర్టిజన్‌ కుమార్‌ :	9553614407

సైన్స్‌పై పట్టు సాధించాలి

జిల్లా విద్యాధికారి వేంకటేశ్వర్లు

రామచంద్రాపురం (పటాన్‌చెరు): నేడు ప్రపంచం సైన్స్‌ మీదనే ఆధారపడి నడుస్తుందని, విద్యార్థులు సైన్స్‌పై మరింత పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం 'కలాం స్ఫూర్తి యాత్ర' పేరుతో బయలుదేరిన బస్సు ల్యాబ్‌ భెల్‌ జిల్లాపరిషత్‌ పాఠశాలకు వచ్చిన సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మధులాశ్‌ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని తను సొంతంగా అత్యంత ఆధునిక బస్సు ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైన్స్‌పై మరింత అవగాహన కల్పిస్తున్నారని వివరించారు. ఇందులో రోబోటిక్‌, త్రీడీ ప్రింటింగ్‌, డ్రోన్‌ ఇలా పలు అంశాలపై అవగాహన కల్పించడం సంతోషమన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

రాజేంద్రనగర్‌: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు రాజేంద్రనగర్‌ కార్పొరేటర్‌ అర్చన జయప్రకాష్‌ వెల్లడించారు. బుద్వేల్‌ భగవత్‌గూడ ప్రాంతంలో గురువారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌కుమార్‌, రాందాస్‌, సూర్యప్రకాష్‌రెడ్డి, శ్రీనివాస్‌, మధు, డి.ప్రవీణ్‌, పి.బాల్‌రెడ్డి, వెంకట్‌ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్‌బాబు


ఆలయంలో మంత్రి శ్రీధర్‌ బాబు, ఆలయ కమిటీ సభ్యులు

చందానగర్‌: చందానగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు గురువారం సందర్శించారు. శ్రీవారి పూజలో పాల్గొన్నారు. విశాఖ శారదపీఠం పీఠాధిపతి స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి, ఆలయ కమిటీ చైర్మన్‌ రఘుపతి రెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రెండోరోజు ఆక్రమణల తొలగింపు

చందానగర్‌ : మియాపూర్‌ నుంచి లింగంపల్లి చౌరస్తా వరకు జాతీయ రహదారికి ఇరువైపులా ఫుట్‌పాత్‌లపై అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాల తొలగింపు ప్రక్రియ రెండవ రోజు కొనసాగింది. గురువారం ఆల్విన్‌ కాలనీ చౌరస్తా నుంచి మదీనాగూడ, మైహోం జువెల్‌ ప్రధాన గేటు వరకు ఉన్న ఆక్రమణలను జేసీబీ సహాయంతో తొలగించారు. జీహెచ్‌ఎంసీ ఉపకమిషనర్‌ మోహన్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్‌ ఏసీపీ నాగిరెడ్డి, లా అండ్‌ ఆర్డర్‌, ట్రాఫిక్‌ పోలీసులు పాల్గొన్నారు.


జేసీబీతో ఆక్రమణలను తొలగిస్తున్న టౌన్‌ప్లానింగ్‌ సిబ్బంది

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్‌: డ్రంకెన్‌ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. ట్రాఫిక్‌ సీఐ లాలూనాయక్‌ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం నిర్వహించిన డ్రంకెన్‌ డ్రైవ్‌లో 13 మందిని పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన వాహన దారులను గురువారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా 7 మందికి రూ. 2 వేలు, ఆరుగురికి రూ. 1500 జరిమానా విధించినట్లు ట్రాఫిక్‌ పోలీసులు పేర్కొన్నారు.

ఎండు గంజాయి పట్టివేత

రెండు సెల్‌ఫోన్‌లు, బైక్‌ స్వాధీనం, ఇద్దరు అరెస్టు


వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

పటాన్‌చెరు టౌన్‌: ఇద్దరు వ్యక్తుల నుండి 500 గ్రాముల గంజాయిని పటాన్‌చెరు ఎక్సైజ్‌ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్‌ సీఐ పరమేశ్వర్‌గౌడ్‌ తెలిపిన వివరాల ప్రకారం ...పటాన్‌చెరు మండలం లక్డారం ఎక్స్‌రోడ్‌లో బుధవారం రాత్రి తనిఖీలు చేయగా పటాన్‌చెరుకు చెందిన అఖిల్‌, శశాంక్‌రెడ్డిల నుండి 500 గ్రాముల ఎండు గంజాయి, రెండు సెల్‌ఫోన్‌లను ,బైక్‌ని స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.ఈ తనిఖీలో ఎక్సైజ్‌ ఎస్‌ఐ రాములు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌ ఉండని ప్రాంతాలు

గచ్చిబౌలి: మరమ్మతుల కారణంగా విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు గచ్చిబౌలి ఏఈ భాస్కర్‌ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు జీపీఆర్‌ఏ క్వార్టర్స్‌, యూకో బ్యాంక్‌ లేన్‌, కేంద్రీయ విహార్‌, ఏపీహెచ్‌బీ కాలనీ, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు టీఎన్‌జీవోస్‌ కాలనీ, ఢిల్లీ పబ్లిక్‌ ఓల్డ్‌ స్కూల్‌, కేంబ్రిడ్జి స్కూల్‌ తదితర ప్రాంతాలలో విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నమని పేర్కొన్నారు. అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం



రాయదుర్గం: గౌలిదొడ్డిలోని సీతారామస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను గురువారం ప్రారంభించారు. అర్చకుల మంత్రోచ్చారణలు, భక్తుల జయజయధ్వానాల మధ్య నిర్వహించారు. ఆలయంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, అంకురార్పణ, యాగశాల పూజలను నిర్వహించారు. శుక్రవారం ఉదయం 5 గంటలకు విష్వక్సేన ఆరాధనతో హోమం, రామ మూలమంత్రహవనం, సుందరకాండ హవనం,జలాధివాస హవనం, పూజలు నిర్వహిస్తారు. సోమవారం వరకు పూజా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నసమారాధన ఉంటుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

తెల్లాపూర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం


విద్యుత్‌నగర్‌లో పర్యటిస్తున్న బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలని రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి కోరారు. గురువారం తెల్లాపూర్‌ మున్సిపల్‌ పరిధిలోని విద్యుత్‌నగర్‌ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంజిరెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యపై ఉద్యమిస్తారని తెలిపారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ తెల్లాపూర్‌ మున్సిపల్‌ అధ్యక్షుడు రాంబాబుగౌడ్‌, నాయకులు ప్రతాప్‌రెడ్డి, రాజు, నర్సింహారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌, అనిల్‌, ప్రసన్న లక్ష్మీ, జగన్మోహన్‌ పాల్గొన్నారు.

చందానగర్‌లో సినీనటి అనుపమ పరమేశ్వరన్‌ సందడి



చందానగర్‌: చందానగర్‌లో సినీనటి అనుపమ పరమేశ్వరన్‌ సందడి చేసింది. నగరంలో 2వ త్యోహార్‌ జువెలరీ షోరూంను గురువారం ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు కావలసిన బంగారం, వెండి, వజ్రాల ఆభరణాలు వివిధ మోడల్స్‌ అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సుచిత్ర అహుజ, నిర్వాహకులు పాల్గొన్నారు.

ముగిసిన సమ్మక్క సారలమ్మ జాతర

రాజేంద్రనగర్‌: మానసహిల్స్‌ గుట్టపై రెండు రోజులుగా జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర గురువారం ముగిసింది. భక్తులు సమ్మక్క సారలమ్మలకు బంగారం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఉదయం రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు అన్నపురెడ్డి భీమార్జున్‌రెడ్డి సమ్మక్క సారలమ్మ పూజలో పాల్గొన్నారు. నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ


ఇబ్రహీంబాగ్‌లో జెండాను ఆవిష్కరించిన యూనియన్‌ నాయకులు

మణికొండ: విద్యుత్‌ శాఖ కార్మికుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారానికి 1104 యూనియన్‌ అలుపెరగని పోరాటం చేస్తుందని సైబర్‌సిటీ సర్కిల్‌ రీజినల్‌ సెక్రటరీ భాస్కర్‌రెడ్డి అన్నారు. యూనియన్‌ 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ఇబ్రహీంబాగ్‌ డివిజన్‌ పరిధిలోని అన్ని సెక్షన్‌లలో జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వాటి పరిష్కారానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్‌ ప్రెసిడెంట్‌ రామ్‌మోహన్‌, వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ ప్రభాకర్‌, ఆఫీసు సెక్రటరీలు గౌస్‌, రాజేశ్‌, ఇబ్రహీంబాగ్‌ డివిజన్‌ అధ్యక్షుడు రత్నం, సెక్రటరీ మూర్తి, నాయకులు శంకర్‌నాయక్‌, మధుసూదన్‌రెడ్డి, రాజు, రాఘవేందర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, మురళీకృష్ణ, యాదగిరి, మాణిక్యం, పుల్లయ్య పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

శంషాబాద్‌: మౌలిక వసతులు కల్పించాలని హుడా కాలనీవాసులు గురువారం మున్సిపల్‌ కమిషనర్‌ సుమన్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. హుడా కాలనీలో హెచ్‌ఎండబ్ల్యూస్‌ ట్యాంకు నిర్మాణం కోసం పెద్ద ఎత్తున రోడ్లను తవ్వి వదిలేయడంతో గోతులమయంగా మారిందన్నారు. రహదారులకు మరమ్మతులు చేయడంతో పాటు వందగజాల లోపు ఉన్న గృహాలకు ఉచిత తాగునీరు సరఫరా చేయాలని కోరారు. డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారడంతో దోమలు, పందుల బెడద తీవ్రమై అనారోగ్యం బారిన పడుతున్నామన్నారు.

